ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి

మరచిన పెద్దలు... తలచిన పిల్లలు

విశాలాంధ్ర-చింతపల్లి : జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పెద్దలు విస్మరించినా, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా అక్టోబర్ రెండో తేదీన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించుకోవడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ ఏడాది దసరా పర్వదినం కూడా అక్టోబర్ రెండో తేదీన రావడం యాదృచ్ఛికంగా మారింది. దీంతో దసరా పర్వదిన సంబరాల్లో పడి అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు ఎవరు కూడా స్థానికంగా (పాత బస్టాండ్ కూడలిలో) ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కనీసం పూలమాలవేసి నివాళు లర్పించిన పాపాన పోలేదు. దీన్ని గమనించిన స్థానిక వేణు ట్యూషన్ సెంటర్ విద్యార్థులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

జీఎస్టీ ద్వారా దుకాణదారులు విక్రయాలు జరపాలి

- జీఎస్టీ కొత్త రేట్లు... ప్రజలకు కేంద్రం కీలక సూచన
- ఎంపీడీఓ పి. ఇమ్మానుయేల్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో వస్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు ప్రారంభమైనందున ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సవరణలతో ప్రజలకు కలిగే లాభాన్ని అధికారులు నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారనీ. పెద్దమట్టపల్లి ప్రధాన రహదారిలో ఎంపీడీవో పి ఇమ్మానియేల్ మండల ప్రత్యేక అధికారి మురళి దుకాణాలు ప్రజల వద్దకు దుకాణదారుల వద్దకు వెళ్లి జీఎస్టి సవరణ వల్ల వారు పొందే లబ్ధిని, వాటి ఫలాలు ప్రజల వరకు వస్తున్నాయా అని పెద్ద మట్టపల్లిపంచాయతీ లోని ప్రజలతో మమేకమై వారి యొక్క వివరణలు తీసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించాయి. కాబట్టి వ్యాపారులు వస్తువుల ధరలు, వ్యవసాయ పనిముట్ల ధరలు, తగ్గించి విక్రయించకపోతే జరిమానా తో పాటు చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. అనంతరం జీఎస్టీ పాంప్లెట్స్ అందరికీ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెట్టి లక్ష్మి, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజాపరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, దుకానుదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ విధేయులకు సీఈసీలో చోటు

పాడేరు నియోజకవర్గం నుంచి పసుపులేటి బాలరాజు, అరకు నియోజకవర్గం నుంచి చెట్టి ఫాల్గుణ

విశాలాంధ్ర-చింతపల్లి : పార్టీలో విధేయులుగా ఉన్న వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర కమిటీలో చోటు కల్పించారు. ఇందులో భాగంగా పార్టీకి చెందిన సుమారు 49 మందికి కేంద్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించారు. వీరిలో పాడేరు నియోజకవర్గానికి సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, అరకు నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు చెట్టి ఫాల్గుణలకు చోటు కల్పించారు. దీంతో ఆయా నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 67 వినతులు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 67 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.ఎం జె.అభిషేక్‌గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

గుత్తులపుట్టు సంతబైల్లో ఆర్టీసీ బస్ షెల్టర్, ప్రభుత్వ భూములు కబ్జా!

కళ్ళకు గంతలు కట్టుకున్న పంచాయితీ, రెవెన్యూ, ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర-పాడేరు : 1/70 చట్టంని తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు దర్జాగా బినామీ పేర్లతో ప్రభుత్వ భూములు, ఆర్టీసీ బస్సు షెల్టర్ లు అక్రమనాలు చేస్తూ దర్జాగా శాశ్వత గృహాలు షాపులు నిర్మించుకొని లక్షలు గడిస్తున్నారు. పాడేరు మండలం గుత్తుల పుట్టు సంతబయలు ప్రభుత్వ స్థలాల సైతం గిరిజనేతరులు ఆక్రమానాలు చేస్తూ శాశ్వత గృహాలు షాపులు నిర్మించుకొని ఉన్నారు అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుంది. అడ్డుకట్ట వేసే అధికారులు కాసులకు కక్కుర్తి పడి కళ్ళకు గంతులు కట్టుకుంటే ఎవరేం చేస్తారని ఆరోపణలు కూడా లేకపోలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు నిర్వహించి కాసులు తీసుకుని వదిలివేస్తున్నారని బహిరంగనే మాట్లాడుకుంటున్నాం పరిస్థితి లేకపోలేదు. ఇటువంటి అధికారుల వల్ల గిరిజనుల హక్కులు చట్టాలు కనుమరుగైపోతున్నాయని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం సంత సమయంలోనైతే ఏకంగా గుడిని కబ్జా చేసి దుకాణ సముదాయాలు పెట్టడం చాలా విడ్డూరంగా ఉంటుంది ఈ కబ్జాలపై అనేక మారు పంచాయతీ రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోతుందని గిరిజన సంఘాలు ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సరి చేయాలని పలువురు కోరుతున్నారు. అటుగా అధికారులు చర్యలు చేపడతారో లేక గిరిజనేతరులు ఇచ్చేటటువంటి కాసులకు కక్కుర్తి పడి గిరిజన హక్కులు చట్టాలు కాలరాస్తారో వేచి చూద్దాం మరి.

భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరిశదేవి శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలో కిర్రాబులో 38లక్షలతో నిర్మిస్తున్న పంచాయితీ భవనం, మెల్లిమెట్ల గ్రామంలో 12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణాజల తాతారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు, ఎంపిటిసి నల్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే అభివృద్ధి పనులు గుర్తింపు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని ఉన్న గ్రామాల పంచాయతీల అభివృద్ధికి పనులు గుర్తించేందుకు గ్రామ సభ ద్వారా సాధ్యపడు తుందని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డ్వామ పిడి విద్యాసాగర్ అన్నారు. మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ సచివాలయంలో స్థానిక సర్పంచ్ మజ్జి అప్పారావు అధ్యక్షతన గ్రామసభ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ నలుమూల గ్రామాల నుండి ప్రజలు హాజ రయ్యారు. సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఉపాధిహామీ ద్వమా పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ పంచాయతీ గ్రామ సభ ద్వారా అనేక సమస్యలు పరిష్కారం సాధ్యం పడుతుందని అందులో భాగంగా 26 .27 ఆర్థిక సంవత్సరంలో వివిధ అభివృద్ధి పనులు లబ్ధిదారులు సూచనమేరకు గుర్తించడం జరుగుతుందని అన్నారు. అయితే రైతు భూమిలో ఏపనులు చేపట్టాలో ఆ విషయాలను గ్రామసభ ద్వారా లేదా లిఖితపూర్వకంగా విన్న వించినట్లయితే వాటిని గుర్తించి పనులు చేపట్టేందుకు అవకాశం కల్పించడం జరుగు తుందని ప్రతి ఒక్క లబ్ధిదారుడు తప్పకుండా సద్వినియోగం పరచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఏపీఓ అర్జున్, సచివాలయం సిబ్బంది సెక్రటరీ వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గింపు

విశాలాంధ్ర-జికే.వీధి : సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్‌లో భాగంగా ఈ రోజు గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో సర్పంచ్ కుర్ర సుభద్ర, ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయటం జరిగింది. ఈపథకం లో భాగంగా వ్యవసాయ పరికరాల పై జీఎస్టీ తగ్గింపు అనగా ట్రాక్టర్ నకు (12%-5%), వ్యవసాయ యంత్ర పరికరాలపై ఏడు శాతం తగ్గింపు, బయో పెస్టిసైడ్స్ 7%, డ్రోన్స్ పై 13%, టార్పాలిన్స్పై 7%, తగ్గిందని, అలాగే బిందు, తుంపర్ల సేద్యం పై 7% వరకు జీఎస్టీ తగ్గిందిని, వివిధ పంటలకు బిందు సేద్యంపై ప్రయోజనాల కోసం రైతులకు చెప్పటం జరిగిందినీ వారన్నారు. పంచాయతీ కేంద్రం నుండి కూడలి జంక్షన్ వరకు ర్యాలీ చేయటం జరిగిందినీ మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణ బాబు, గోవిందరావు, ఏపీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, కే.బాలకృష్ణ, రిమల రాజేశ్వరి ఎంపిటిసి, కూటమి సభ్యులు, వైస్ సర్పంచ్, పీసా కమిటీ సభ్యులు, రైతుసేవ కేంద్ర సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

అపార నష్టం జరిగిన అరటి, మొక్కజొన్న, పంటల రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-వీరఘట్టం : అక్టోబర్ 1,2 తేదీల్లో వచ్చిన తుఫాను ఫలితంగా తీవ్రమైన గాలులతో కూడిన వర్షానికి పార్వతీపురం మన్యం జిల్లాలో అరటి, మొక్కజొన్న,వరి,పత్తి,తదితర పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది. వీరఘట్టం మండలం పరిధిలో ఉన్న గ్రామాలు కంబర, కంబరవలస, చిట్టపూడి వలస, దశమంతపురం తదితర గ్రామాలలో జరిగిన అరటి పంట నష్టాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిడితి అప్పలనాయుడు, జిల్లా కోశాధికారి బొత్స గౌర్నాయుడు,మరియు వండాన కూర్మారావులతో కూడిన ప్రతినిధి బృందం శుక్రవారం గాలి వానకు నష్టం జరిగిన అరటి పంటలను మరియు వరి జొన్న పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో అప్పలనాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టారని అరటి రైతులను అడగగా సుమారు 40 నుంచి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు రైతులు నడిమింటి లక్ష్మణరావు, మరడాన చంద్రశేఖర్ బంకురు గోపినాయుడు తదితరులు రైతులు తెలిపారు. మరికొద్ది రోజుల్లో పంట చేతికందే దశలో తీవ్రమైన గాలులు తుఫాను రావడంతో అపారమైన నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ ఎకరాకు అరటి పంట వల్ల సుమారు లక్ష రూపాయలు ఆదాయం వచ్చేదని పెట్టుబడి పోను వచ్చిన ఆదాయంతో కుటుంబం సంవత్సరం పొడవున జీవించేదని అటువంటి జీవనానికి నష్టం ఈ గాలి వాన తుఫానువల్ల వచ్చిందని ఇది ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించి, జిల్లాలో పంటల నష్టాలను గుర్తించి రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతు కుటుంబానికి ఆదాయ వనరుగా ఉన్న అరటిపంట నష్టం వల్ల సంవత్సరం బ్రతుకుపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వీరఘట్ట మండలంలో కంబర, కంబరవలస, చిట్టపూడివలస, దశమంతపురం, నడుకూరు తదితర గ్రామాలలో సుమారు 700-800 ఎకరాలు పంట నష్టం జరిగిందని, కావున వరద ప్రభావం తగ్గిన తర్వాత క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

జిల్లాలో 9 శిశు సంరక్షణా కేంద్రాలు గుర్తింపు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం జిల్లాలో 9 శిశు సంరక్షణ కేంద్రాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో శిశు సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ లోప పోషణ, రక్తహీనత కలగకుండా పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సంరక్షణ కేంద్రాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం గుర్తించి మంజూరు చేసిన అనుమతి పత్రాలను జిల్లా కలెక్టర్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి టి. కనకదుర్గ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, బాలల సంక్షేమ సమితి సభ్యులు చిట్టిబాబు, రక్షణ అధికారి ప్రసాదరావు, 9 శిశుసంరక్షణ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవా పథకం అందజేత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం : అర్హులైన ప్రతి ఒక్క ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్, ఓనర్స్‌కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందించడం జరుగు తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, ఆయామండలాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం 9గంటలకు పార్వతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే ఆటో డ్రైవర్స్ సేవా పథకం కార్యక్రమంపై సమీక్ష సమావేశంను నిర్వహించి కార్యక్రమం విజయవంతం చేసేలా తగు సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, కాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈపథకం అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో లను సూచించారు. శనివారం జరగబోయే కార్యక్రమానికి అర్హులైన వారంతా హాజరయ్యే విధంగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గోడ కూలి ఒకరు మృతి... మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కురుపాం : బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురిసిన ఎడతెరిపి లేని

వర్షానికి మండలంలోని ఉదయపురం కోలనీలో మట్టి ఇంటి గోడ కూలిన ఘటనలో కుంబురుకు అరవింద్(22) అక్కడికక్కడే మృత్యుఒడికి చేరుకోగా అన్నయ్య వినయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఉదయపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు కుటుంభానికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం మంజూరు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బెలగాం : ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన చందాన సింహాచలం (59) శుక్రవారం ఉదయం 8.00 గంటల సమయంలో తన ఇంటి నుండి బహిర్భూమికి వెళుతూ నర్సిపురం రైల్వే స్టేషన్ ఎల్విగేట్ సమీపంలో పట్టాలు దాటుతుండగా ట్రెన్ నెంబర్ 18111 యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదవశాత్తు ఢీ కొనడం వలన తగిలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పార్వతీపురం రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు మహాత్మగాంధీ అని, ఆయన మార్గం అనుసరణీయమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం జాతిపిత మహాత్మ గాంధీజి 156వ జయంతి సందర్భంగా గాంధీజి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలనచేసి, పూలమాలలు వేసి కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుపరిపాలన ద్వారా గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా గాంధీ కలలు కన్నారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి రైతులకు అందించిన సేవలను గుర్తుచేశారు. సత్యమే దైవమని, సత్యాన్నే ఆయుధంగా ఎంచుకోవాలని గాంధీజీ బోధించారు. అహింస ద్వారా సాధించలేనిది ఏదీ లేదని, అహింస ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించవచ్చని నిరూపించారు. సత్యం కోసం, న్యాయం కోసం అహింసాత్మక పద్ధతుల్లో నిరసన తెలపడమే సత్యాగ్రహం అని సహాయ నిరాకరణ బ్రిటిష్ పాలనలో అన్యాయాలను ప్రతిఘటించడానికి, వారికి సహాయం చేయడాన్ని నిరాకరించడం ఒక ముఖ్యమైన ఆయుధం అని, సామరస్యం, సమానత్వం గాంధీజీ సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్ర రెడ్డి, ఎక్సైజ్ సంతోష్, సి.సెక్షన్ సూపరెంట్ శ్రీరాముమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చిన్నారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం దేవనాపురం పంచాయతీ పరిధిలో గల జగత పల్లి వ్యూ పాయింట్ అందాలను ఆస్వాదించడానికి పాలకొండ గ్రామం కోట దుర్గమ్మ వీధికి చెందిన సాహిని సాయి కృష్ణ 28 తండ్రి లేట్ జగన్నాధ రావు స్నేహితులతో కలిసి మూడు ద్విచక్ర వాహనాల్లో 1వ తేదీ బుధవారం సాయంత్రం జగతి పల్లి వ్యూ పాయింట్ అందాలను ఆస్వాదించి, తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డు మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరిగి పాలకొండకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి సాహిని సాయికృష్ణ తీవ్ర గాయాలు అవటంతో స్నేహితులు సమీప గ్రామస్తులు సీతంపేట ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించారు. ప్రమాద బాధితుడు ను మెరుగైన వైద్య సేవలు నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించగా 2వ తేదీ గురువారం ఆస్పత్రిలో మృతి చెంధారని సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు తెలిపారు. మృతుడికి తల్లి మరియు సోదరుడు ఉన్నారని తెలిపారు.

9 న మాజీ సీఎం జగన్ జిల్లా పర్యటన

మాజీ మంత్రి కురసాల కన్నబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి: ఈనెల 9న మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు వస్తున్నట్లు ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆస్పత్రులను ప్రైవేటు పరం చేయడానికి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఇప్పటికే ప్రజల్లోకి తీసుకువెళ్లామని తెలిపారు. అందులో భాగంగానే నర్సీపట్నం నియోజవర్గం మాకవారిపాలెం లో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజీని జగన్మోహన్ రెడ్డి సందర్శిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, జిల్లా అధ్యక్షు లు గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా అధ్యక్షు కేకే రాజు, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు చిన్న శీను, పెట్ల ఉమా శంకర్ గణేష్, అదీప్ రాజ్, శోభ హైమావతి, పార్లమెంటరీ నియోజవర్గ సమన్వయకర్త బొడ్డేటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి...

విశాలాంధ్ర-కోటవురట్ల: ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు ఏర్పాటు, మంచినీటి సరఫరా, చెత్త సేకరణ, ఇంటి పన్ను వసూలు వంటి పనులు చేపట్టడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. గ్రామంలో అక్కడక్కడ పైప్ లైన్లు మరమ్మత్తులకు రావడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని, ఎస్సీ కాలనీలో వీధిలైట్లు వెలగక పోవడంతో వాటి ఏర్పాటుకు సమావేశంలో చర్చించారు. వీధిలైట్లు ఏర్పాటు చేసి పైపు లైన్లు మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ప్రతి ఒక్కరు ఇంటి పనులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకరత్నం, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు మాణిక్యాలరావు, నునగుప్పుల కృష్ణ, జనసేన నాయకులు కోలా రమేష్, తంగేటి రాంబాబు, వార్డ్ మెంబర్ డివి రావు సచివాలయం సిబ్బంది, అంగన్వాడి, ఉపాధి హామీ, వెలుగు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాబోయే తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే...

హోంమంత్రి అనిత

విశాలాంధ్ర-నక్కపల్లి: పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన 147 మంది ఉపాధ్యాయులకు గాను వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్ హాల్‌లో హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి, నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులకు నూతన వస్త్రాలు, సన్మాన పతకాలు మరియు ప్రతి ఒక్కరికీ ఒక మొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే, పాయకరావుపేట మండలం పీఎల్ పురం గ్రామానికి చెందిన ధనలక్ష్మికి అపాయింట్మెంట్ ఆర్డర్‌ను మంత్రి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాబోయే తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. మీరు అందరూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ మెగా డీఎస్సీ ప్రక్రియలో 140 కోర్టు కేసులు ఎదురైనా, ప్రభుత్వం పట్టుదలగా ముందుకు సాగిందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటివరకు 9 డీఎస్సీలు నిర్వహించ బడ్డాయని, తాను కూడా 2002లో టీచర్‌గా చేరారని తెలిపారు. మీరు ఏ పాఠశాలలో జాయిన్ అవుతారో, అక్కడే నేను అందించిన మొక్కను నాటి సంరక్షించండని ఉపాధ్యాయులకు సూచించారు. మంత్రి లోకేష్ విద్యావ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకువచ్చారని, పాఠశాలలు దేవాలయాలంటూ భావించి, అక్కడ ఎలాంటి సమావేశాలు, వేడుకలు నిర్వహించకూడదని స్పష్టం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో మంత్రి ఉపాధ్యాయులతో కలిసి భోజనంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులంతా హోం మంత్రి అనిత గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాలాంధ్ర-యలమంచిలి: రాంబిల్లి మండలం మురకాడ గ్రామా నికి చెందిన ఈరిగిల సూరిబాబు కి షుగర్ కారణంగా ఒక కాలు తొలగించారు, తను ఏ పని చేసుకోకపోవడంతో ఇంట్లో కూడా ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉండటంతో అలాగే తనకు పెన్షన్ కూడా రావడం లేదు సుందరపు విజయకుమార్, తన సొంత నిధుల నుండి తనకు పెన్షన్ ఇస్తున్నారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్, నూకన్న దొర, సన్యాసినాయుడు, ప్రగడ శివ, ప్రగడ తాతాజీ, శ్రీను, శేషగిరి, నరసింహమూర్తి, పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్‌తో మత్స్యకారుల పొట్ట కొట్టొద్దు...

- కంచాలు పట్టుకొని వినూత్న రీతిన భిక్షాటన
- మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు సంఘీభావం

విశాలాంధ్ర-నక్కపల్లి : మత్స్యకారులు చేస్తున్న నిరసన దీక్షలు 20 రోజుల నుండి కొనసాగుతుంది. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయడం వలన మత్స్యకారులకు సముద్రం దూరం అవుతుందని వినూత్నంగా భిక్షాటన ఆడుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి బాబ్జి,మత్స్యకారులు మాట్లాడుతూ ఇప్పటికే రాజయ్యపేట గ్రామాన్ని ఆనుకొని హెటిరో డ్రగ్స్ మందుల కంపెనీ ఏర్పాటు చేశారు ఈ కంపెనీ 2007 లో ఉత్పత్తి ప్రారంభించారు ఈ 18 సంవత్సరాల కాలంలో హెటిరో డ్రగ్ కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో వదలడం వలన చేపలు చనిపోయి ఇక్కడ వేట సాగక గ్రామాలు ఖాళీ చేసి వలసలు పోతున్నామని, వాయు జల కాలుష్యాల వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తులు శ్వాస కోసం వ్యాధుల బారిన పడి అనేక మంది మరణించాలని ఇప్పటికే అనేకమంది లక్షల రూపాయలు అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని అయినా ప్రాణాలు తగ్గడం లేదు ఒక హెట్ రోడ్ రగ్గు మందుల కంపెనీ వలన ఇన్ని అనర్థాలు ఎదుర్కొంటుంటే బలుపు పేరుతో ప్రజల సంఖ్యలో కమిటీ ఏర్పాటు చేస్తే ఆ కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో వదిలితే మత్స్య సంపద పూర్తిగా నశించిపోయి మత్స్యకారులు పూర్తిగా ఉపాధి కోల్పోయి పదివేల మంది నివసిస్తున్న రాజయ్యపేట గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్లి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అంతేకాక ఈ గ్రామంతో పాటు ఈ చుట్టూ పక్కల ఉన్న గ్రామాల్లో జల, వాయు కాలుష్యం వలన అనేక రకాల వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని అందు వలన రాజయ్యపేట పరిసర ప్రాంతాలలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయవద్దు అని 2025 సెప్టెంబర్ 14వ తేదీ నుండి నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బల్క్ డ్రగ్ పార్క్ ఇక్కడ ఏర్పాటు చేయమని అక్కడి నుంచే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాసులమ్మ, మత్స్యకార నాయకులు పిక్కి స్వామి, సోములు, సూరిబాబు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్ మృతి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గొర్లి పార్వతి (67) అనారోగ్యంతో బాధపడి గురువారం మృతి చెందారు. ఆమె 2005సం. నుండి 2014సం. వరకు పార్వతీపురం మునిసిపల్ కౌన్సిలర్ గా సేవలందించారు, ఆమె భర్త గొర్లి శంకర్రావు సీనియర్ రాజకీయ నాయకులు మరియు సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీ అధ్యక్షునిగాను, ఆమె కుమారుడు గొర్లి మాధవరావు ప్రస్తుతం వైసిపి పార్టీలో పార్వతీపురం నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షునిగా వున్నారు. ఆమె కోడలు పద్మ సాయి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో హెడ్ నర్స్ గా సేవలు అందిస్తున్నారు.

నాటు వైద్యుల వైద్యం ప్రమాదకరం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : నాటువైద్యులవైద్యం ప్రమాదకరమని, అత్యవసర పరిస్థితులలో దగ్గరలో ఉన్న సిహెచ్సి, పిహెచ్సిలద్వారా వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు దయచేసి అందుబాటులో ఉన్న సిహెచ్సిలను, మెడికల్ ఆఫీసర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ఎంపీలు, నాటువైద్యుల దగ్గరకు వెళ్లొద్దని సూచించారు. సిహెచ్సి, పిహెచ్సి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మందులు, పూర్తిస్థాయిలో వైద్యం అందుబాటులో ఉన్నాయన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా ఉచితంగా వైద్యం అందించడంతో పాటు మంచి నాణ్యతతో కూడిన మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకి కోసం అంబులెన్సులతో పాటు ఐటిడిఎల నుంచి కూడా ప్రత్యేక వాహనాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్నా మాదృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ చెప్పారు. సమస్య తెలిసిన వెంటనే మీరు ఎక్కడుంటే అక్కడికి వాహనం పంపించి, జ్వరంతో ఉన్నా సరే తీసుకొచ్చి మంచి వైద్యాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్ఎంపీలు, నాటు వైద్యులను నమ్మవద్దని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మంచి డాక్టర్లు ఉన్నారని వారి వద్దకు వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, జిల్లాలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న వాళ్లందరూ జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధుల ప్రభాలే అవకాశం ఉన్నందున అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమతంగా ఉండాలన్నారు. ఇటువంటి సమయాల్లో సీజనల్ జ్వరాలు మలేరియా లాంటివి వస్తాయని తెలిపారు. వాటిని అరికట్టెందుకు ప్రత్యేకంగా అధికారులతో ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి మొత్తం యంత్రాంగాన్ని అలర్ట్ చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్న పురపాలక అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫీల్డ్ మీద వాటర్ టెస్టింగ్‌లు నూరు శాతం టెస్టింగ్ కోసం ఇప్పుడు డ్రైవ్ తీసుకోవడం జరిగిందని, తాగునీరు, పరిసరాల శుభ్రత మీద కూడా ప్రత్యేకమైన డ్రైవ్ చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రజలందరూ దోమ కాటుకు గురికాకుండా పూర్తిస్థాయిలో దోమతెరలు వినియోగించా లన్నారు. పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా మురుగు, దోమల నిల్వ ఉండే ప్రాంతాలను పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. తద్వారా లార్వా నివారణకు, లార్వాని నాశనం చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు సహకరిస్తే ఈ సంవత్సరం మలేరియా నుంచి బయటపడడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరూ అవగాహనతో జాగ్రత్తగా ఉండి ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రత్యేక వైద్య బృందంలుగా డాక్టర్ వినోద్ కుమార్ లాల్వాని, అసిస్టెంట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్, డాక్టర్. డి.సిహెచ్. ఎస్ వరుణ్ ప్రసాదరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్, మైక్రోబయాలజీ, డాక్టర్ ఎ.కిషోర్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పీడియాట్రిషన్‌లు ఉండి వైద్య సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్, ఎస్పీలతో వార్షాబావ పరిస్థితిని తెలుసుకున్న మంత్రి కింజరాపు

విశాలాంధ్ర -పార్వతీపురం : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా గురువారం విస్తారంగా వర్షాలు కురిసిన సమయంలో పార్వతీపురం మన్యం జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి లతో ఫోన్లో మాట్లాడి వరదపరిస్థితిని అడిగి తెలుసుకొని పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈదురు గాలులు కారణంగా నేలకొరిగిన చెట్లు తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుంగా చూడాలని ఆదేశించారు. విపత్తు బృందాలు పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరాతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. నాగావళి, వంశధార నదుల్లో వరద ఉద్ధృతి పెరగడంతో నదిపరివాహక ప్రజలను అప్రమత్తం చేసి వారిని సురక్షిత ప్రాంతాలను తరలించాలని సూచించారు. జలదిబ్బంధంలో ఉన్న గ్రామాల ప్రజలకు అవసరమైన సహాయం అందించి వారిని సురక్షిత ప్రాంతాలను తరలించాలని సూచించారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సేవలతో పాటు అధికారులు అందుబాటులో ఉండాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లాలో ఎడతెరిపి లేకుండా గురువారం కురిసిన వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లాలో 4వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు సమాచారం అందడంతో పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఎవరికైన ఎటువంటి సమస్య ఎదురైనా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08963-796085 కి సంప్రదిస్తే, తక్షణమే సహాయ చర్యలు చేపట్టడం జరుగుందని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. శుక్రవారం నాడు జిల్లాలోని పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు సెలవు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం వాతావరణం ప్రశాంతంగా నెలకొన్న నేపథ్యంలో భారీ వర్షాలకు పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంటలనష్టాన్ని అంచనా వేయడంలో నిబంధనయ్యారు. జిల్లాలోని నాగావళి నది ఉధృతంగా ప్రవహించడంతో పాటు పలు గ్రామాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి.

జిఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చేకూరే లబ్దిపై అవగాహన కలిగించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చేకూరే లబ్ధిపై వారికి అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిఎస్టి శాఖ, పారిశ్రామిక శాఖ, చేనేత పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిఎస్టి ఎగ్జిబిషన్, వర్క్ షాప్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థ, ఒక జిల్లా,ఒక ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22, 2025 నుండి తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అన్నారు. జిఎస్టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 నుండి ఈనెల 19 వరకు నిర్వహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ జిఎస్టి రేట్ల తగ్గింపు వల్ల చేకూరే లబ్ధిపై వివిధ కార్యక్రమాల ద్వారా వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిఎస్టి తగ్గింపుతో మారే ధరలపై దుకాణదారులకు అవగాహన కలిగించి తగ్గిన ధరలతోనే వస్తు విక్రయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సామాన్యులు వాడే నిత్యావసర వస్తువులు టూత్ పేస్ట్, బ్రష్, సబ్బులు, పాలు మొదలైన వాటిపై గతంలో ఉండే 12-18 శాతం జిఎస్టి ప్రస్తుతం 5 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని కలెక్టర్ అన్నారు. తగ్గించిన జిఎస్టి వల్ల ప్రజలకు ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వస్తు ఉత్పత్తిదారులకు సులభంగా జిఎస్టి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం జిఎస్టిని 5 శాతం చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల్లో అవగాహన కలిగించి, వారు కూడా స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడానికి జిఎస్టి తగ్గింపు అనేది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి శాఖ డిప్యూటీ కమీషనర్ మరియు నోడల్ ఆఫీసర్ డేవిడ్ అనిల్ కుమార్, పార్వతీపురం సర్కిల్ సహాయ కమిషనర్ జి. లక్ష్మీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎం.వి. కరుణాకర్, జిల్లా చేనేత పరిశ్రమల శాఖ అధికారి ఎన్. వెంకటరమణ, జిల్లా కిరాణా మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : జిఎస్టి తగ్గింపుతో పేద మధ్యతరగతి కుటుంబాలకు

ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని జిల్లా అధికారి జ్ఞాన ప్రసనంబ అన్నారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట గ్రామాల్లో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిఎస్టి తగ్గింపుతో కలుగు ప్రయోజనాలు, లాభాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్, జిఎస్ టిఒ తిరుపతి, ఎఇఒ విజయ్ కుమార్, ఎంపిడిఒ ఎల్ శ్రీనివాసరావు, ఐకెపి ఎపిఎం సతీష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని విచారించిన కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి శుక్రవారం స్వయంగా జిల్లా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న విధానం, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను ఒక్కొక్క విద్యార్థినిని జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా కలుసుకుని విచారించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత వారిలో పచ్చకామెర్ల లక్షణాలు ఉన్నట్లు వైద్య పరీక్షల ద్వారా గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి పరీక్షలు చేస్తున్నామన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్న వారికీ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి, మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సుమారు 50 మంది విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, ఇందులో 20 మంది పూర్తిస్థాయిలో కోలుకున్నారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని, ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కెజిహెచ్‌కి రిఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులు ఇంట్లో ఉన్నా లేదా హాస్టల్లో ఉన్నా వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి, పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబందించిన కారణాలను తెలుసు కోవడానికి ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బృందాన్ని ఇప్పటికే ఘటనా స్థలానికి పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని త్వరలోనే నివేదికలు వస్తాయన్నారు. ఎవరికైనా ఎటువంటి చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలా వారి తల్లిదండ్రులు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగ శివ జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. గొర్లి నాగభూషణరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అస్వస్థతపై కమిటీ పరిశీలన



విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలం లోని శివన్నపేట పరిధిలో గల ఏ పి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇటీవల జరిగిన విద్యార్థుల అస్వస్థత పరిణామాల కారణాలను పరిశోధించేందుకు రాజధాని విజయవాడ నుండి ముగ్గురు సభ్యులతో కూడిన బృందం శుక్రవారం వచ్చింది. పాఠశాల ప్రస్తుతం దసరా సెలవులు అయినప్పటికీ పరిసర ప్రాంతాలలో బ్రీడింగ్ ఉనికిని పరిశోదించారు. జె డి డాక్టర్ మల్లీశ్వరి పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడి పిల్లలకు అవసరమైన పచ్చకామెర్ల టెస్టు లను పరిశీలించి తగిన సలహాలు అందించారు.విస్తరణాధికారి హరి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరిగినప్పుడే ఇలాంటి ఎపిడమిక్ లు రాకుండా ఉంటాయని అన్నారు. హాస్టల్ వార్డెన్ ను పార్వతీశం విద్యార్థుల ఆరోగ్య వివరాలను అడిగి వారి అస్వస్థతకు కారణాలు ఆరా తీశారు. జిల్లా మలేరియా అధికారి మణి మాట్లాడుతూ విద్యార్థుల ఈ స్థితికి కలుషిత నీరే కారణమని, మలేరియా లక్షణాలు ఎవరికి లేవని నిర్ధారణ పరీక్షలలో తేలిందని అన్నారు.

తల్లిదండ్రులు సహకరిస్తే చిన్నారులందర్నీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతాం

కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు ముందుకు వచ్చి సహాకరిస్తే విద్యార్థులందరినీ ఆరోగ్యవంతులుగా చేయగలుగుతామని మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిభిరాన్ని ఐటీడిఏ పిఓ యశ్వంత్ కుమార్ ,డిడి క్రిష్ణ వేణితో కలిసి పరిశీలించారు. పరీక్షలు నిర్వహించి న వారిలో జ్వరాలు ,వాంతులు ,కామెర్లు ఉన్న వారి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు మరియు తల్లి తండ్రులు కు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎప్పుడు నుంచి ఉన్నాయి, పాఠశాల లో మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ పచ్చ కామెర్లు ఉన్నాయని నాటు వైద్యం చేయించుకోవద్దని తల్లి తండ్రులు ముందుకు వచ్చి తమ పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేస్తే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అరటి పంట నష్టాన్ని సమగ్రంగా గుర్తించండి : రాష్ట్ర విప్ జగదీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోయిన అరటి పంట నష్టాన్ని సమగ్రమైన పరిశీలన చేసి ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు ను ఆదేశించారు. శుక్రవారం కురుపాం మేజర్ పంచాయతీ పరిదిలోని పూతిక వలస లో నష్టపోయిన అరటి పంటలు ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు నష్ట పోయిన తీరు అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం ఆమె మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు అందరికీ నష్ట పరిహారం మంజూరుకు తనవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. సుమారు 300ఎకరాల అరటి జొన్న పంటలు నేలకొరిగాయి ని రైతులు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రికి పంటలు నష్టం ఫోన్‌లో వివరించారు. మొత్తం నష్టం ను అంచనా వేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్, మండల కన్వీనర్ కెవి కొండయ్య, కూటమి నాయకులు కె.శ్రీనివాస్, సురేష్, చంటి, ఎఓ నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మంత్రి మొదటి హామీ ఏమైంది..?

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన మొదటి హామీ ఏమయిందనీ సీఐటీయూ నాయకులు ప్రశ్నించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు యమ్మల మన్మధరావు, దావాల రమణ మాట్లాడుతూ గతంలో గిరిజన ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో సుమారు 200 మంది వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు పనిచేసేవారు ఆశ్రమ పాఠశాలలో ఉన్న పిల్లలకు జ్వరము దగ్గు ఇతర అనారోగ్యాలు ఏమైనా ఉంటే పరీక్షలు చేసి వైద్యం చేసేవాలు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేసేవాళ్ళు, వీళ్ళు ఆశ్రమం పాఠశాలలో పిల్లల ఆరోగ్య యోగక్షేమాలు చూస్తూ ఉండేవారు అలాంటిది వైసిపి ప్రభుత్వం హయాంలో వీళ్ళని తొలగించారు, కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశ్రమ పాఠశాలలో మళ్లీ వైద్య సిబ్బంది ఏఎన్ఎం లను నియమిస్తామని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు హామీ ప్రకారం మొదటి సంతకం కూడా చేశారు. కానీ ఇంతవరకు నియమించలేదు పైగా అధికారంలకు వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మంత్రి పెట్టిన మొదటి సంతకమునకు విలువ లేకుండా పోయిందన్నారు. ఆశ్రమ పాఠశాలలో గాని గురుకుల పాఠశాలలో గాని పిల్లలకు సక్రమమైన వైద్యం అందించాలంటే వైద్య సిబ్బంది నియమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ గొర్ల వెంకటరమణ, బివి రమణ, ఎన్ వై నాయుడు, వి ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థినులను కలెక్టర్ పరామర్శ

విశాలాంధ్ర-బెలగాం:అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులను కలెక్టర్ ప్రభాకరరెడ్డి స్వయంగా జిల్లా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. 8 మంది విద్యార్థులను సిహెచ్సి నుండి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందుతున్న విధానం, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలు ఒక్కొక్క విద్యార్థిని జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా కలుసుకుని విచారించారు. స్కూల్‌లో పరిస్థితుల పైనా, సెలవుల్లో ఇంటి దగ్గర ఉండే పరిస్థితులను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కురుపాం గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ వారి గ్రామాలల్లోనే రక్త నమూనాలు సేకరించి జిల్లా ఆసుపత్రికి నమూనాలను పంపించాలని ఆయన కోరారు. కురుపాం గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రతీ విద్యార్థికి ఫోన్ చేసి విద్యార్థి యొక్క క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా ఎటువంటి చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలా వారి తల్లిదండ్రులు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగ శివ జ్యోతి, ఆర్ఎంఓ డా. శ్యామల వైద్య సిబ్బంది వున్నారు.

ఈనెల 7న భామినిలో జాబ్ మేళా

కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 7న భామినిలోని ఏపీ మోడల్ స్కూల్లో జాబ్ మేళా జరగనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధికల్పనలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న ఉదయం 9.00గం.ల నుంచి జాబ్ మేళా జరుగుతుందని, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నిండి 30 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని అన్నారు. ఈ యొక్క జాబ్ మేళాకు 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందని వివరించారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటు బయో డేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గం.లకు డ్రైవ్ జరుగు ప్రదేశానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 63012 75511 లేదా 90003 08185 నందు సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి సీనియర్ నాయకులు 'కోల' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోల మధుసూదనరావు జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు తినిపించారు. తర్వాత ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మధుసూదనరావుకి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మధుసూధనరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, రౌతు వేణుగోపాల నాయుడు, బోను దేవి చంద్రమౌళి, జాగాన రవిశంకర్, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్ తోపాటు పార్వతిపురం పట్టణం, మండలం, సీతానగరం బలిజిపేట మండలాల నాయకులు పాల్గొని మధుసూదనరావుకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.

ఆశా ఇంటర్వ్యూలో జిమ్మికులే జిమ్మిక్కులు..!

- వారసత్వంగా ఉద్యోగాలు ఇస్తున్నప్పుడు నోటిఫికేషన్ ఎందుకో..?

- మళ్లీ ఇంటర్వ్యూలు చేసి, విద్యార్హతలు బట్టి ఆశా కార్యకర్తల పోస్టులు రిక్రూట్మెంట్ చేయాలని జాయింట్ కలెక్టర్‌కి వినతి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : ఆశ కార్యకర్తల పోస్టుల నియామకములో అల్లూరి జిల్లా వైద్య శాఖలో జిమ్మిక్కులు జరిగిందని,అత్త ఆశా కార్యకర్తగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన తర్వాత అర్హులు కానీ కోడళ్ళకు ఆశా పోస్టులు నియమిస్తున్నప్పుడు ఆశా పోస్టులపై నోటిఫికేషన్ ఎందుకిచ్చారని,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా 124 ఆశ కార్యకర్త పోస్టులకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసి, ఆశా పోస్టులకు జిల్లా వైద్యాధికారులు ఇంటర్వ్యూలు చేపట్టారు. ఆశా కార్యకర్త పోస్టుల భర్తీకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో అర్హతలు సాధించిన అభ్యర్థులకు కాకుండా అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు.ఆశా పోస్టుల ఇంటర్వ్యూలో అభ్యర్థులకు అధికారులు నిర్వహించినమౌఖిక పరీక్షల్లో కనీసం ఎటువంటి సమాధానం ఇవ్వని అభ్యర్థులకు అధికారులు ఆశా కార్యకర్తలుగా ఎంపిక చేసి వారి నుండి నగదు తీసుకున్నారని ఆరోపణలు లేకపోలేదు అన్నారు.జీకే వీధి మండల పరిధిలోని సీలేరు ఆశా పోస్టుకు (బిసి) మహిళకు ఎంపిక కోసం అధికారులు ఆమె ధృవ పత్రాలు పరిశీలన చేశారని, అదే విధంగా అనంతగిరి మండల పరిధిలో గల దంసరాయి ఆశా పోస్టుకు అర్హత సాధించిన గిరిజన మహిళకు పక్కన పెట్టి అనర్హత మహిళను ఎంపిక కోసం ధృవ పత్రాలు పరిశీలన చేశారాని, అలాగే లంగుపర్తి ఆశా పోస్టులో కూడాను ఇదే విధంగా అధికారులు చేశారని, అరకు వేలి మండలం సుంకరమెట్ట ఆసుపత్రి పరిధి అగతంబిడి జయలక్ష్మి ఇలానే జరిగిదన్నారు.ఆశా కార్యకర్త పోస్టుల భర్తీలో అధికారులు పారదర్శకంగా నిర్వహించలేదని, మళ్లీ ఇంటర్వ్యూలు చేసి కొత్తగా సర్టిఫికెట్లు పరిశీలన చేసి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించాలని వైద్య ఆరోగ్యశాఖలో అనేక రకాలుగా గోల్మాల్ జరుగుతుందని,దీన్ని జిల్లా కలెక్టర్ సరి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆశ నియామకంలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఈ పోస్టుల్లో వైద్య ఆరోగ్యశాఖలో కొంతమంది డబ్బులు తీసుకుని అర్హులు కాని వారిని నియమించారని ఆయన అన్నారు. మళ్లీ ఆశ పోస్టుల్లో ఇంటర్వ్యూ నిర్వహించి సరి చేయకపోతే భారీ ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. శుక్రవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జి లక్ష్మి, బోయిన గంగమ్మ, అగతంబిడి జయలక్ష్మి, రంజుల, శెట్టి రాజు, ముప్పల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు పరిహారం అందేటట్టు చర్యలు తీసుకోవాలి

ఉద్యానవన, వ్యవసాయ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నిమ్మక

విశాలాంధ్ర -వీరఘట్టం : నియోజకవర్గంలో రైతులను పరామర్శించి నష్టపరిహారం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నిమ్మక. జయకృష్ణ, వీరఘట్టం మండలం కంబర గ్రామంలో నిన్న ఏర్పడిన తుఫాన్ గాలుల కారణంగా 380 ఎకరాలలో పడిపోయి నష్టం కలిగిన అరటి పంటను పరిశీలించిన లిగౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ దశమంతుపురం గ్రామం నందు 20 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, నడిమికెళ్ళ గ్రామం నందు 20 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, చిట్టిపులివలస గ్రామం నందు 80 ఎకరాలలో నష్టపోయిన అరటి పంటను, 70 ఎకరాలలో నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన శాసనసభ్యులు.ఈ సందర్భం లో ఉద్యానవన అధికారులకు, వ్యవసాయ అధికారులకు సూచనలిస్తూ నష్టపోయిన ప్రతీ రైతును గుర్తించాలని, నష్టపోయిన పంటలను సరిగా లెక్కకట్టి ప్రభుత్వానికి నివేదించాలని, సదరు రిపోర్టులు మా కార్యాలయానికి పంపమని ఆదేశిస్తూ, సదరు రిపోర్టులు ఎమ్మెల్యే కూడా ప్రభుత్వ పెద్దలకు విన్నవించి, సత్వరమే నష్టపరిహారం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో నష్టపోయిన రైతులను పరామర్శించి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

హాస్పిటల్‌లో పెన్షన్ అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సూరంపేట పంచాయతీ పరిధిలోని చిన్నారాయుడిపేట గ్రామానికి చెందిన పొట్నూరు పెంటన్నదొర అనారోగ్యముతో ఉండి పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సూరంపేట పంచాయతీ కార్యదర్శి పిల్లి మురళీకృష్ణ ఆయనకు వచ్చిన ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ డబ్బులను నేరుగా వెళ్లి అందజేశారు. దీంతో ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : పంచాయితీ యువనేత దామోదర్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : క్రీడలతోనే మానసిక ఉల్లాసమని పోతంగి పంచాయితీ యువనాయకుడు దామోదర్ అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ శీలం గొంది గ్రామ యువకులకు శుక్రవారం వాలీబాల్ కిట్లను ఉచితంగా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం పెంచుకోవాలని చెప్పారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకొని బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని యువతకు సలహా ఇచ్చారు. అనేకమంది యువత చెడు మార్గంలో నడిచి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రత్యేక చర్యలు : కలెక్టర్ డా.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో సెప్టెంబర్ 25న అంజలి అనే ఒకవిద్యార్థిని అనారోగ్యంతో మరణించడం జరిగిందని, దీనికి సంబంధించి అదే రోజు జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ ఆరోగ్య పరిస్థితిని ప్రతీ ఉపాధ్యాయుడు పరిశీలించి నివేదిక అందజేయాలనీ ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. వైద్య పరీక్షల్లో భాగంగా కురుపాం గిరిజన పాఠశాలలో సుమారు 43 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లు 26న నివేదికలు అందాయన్నారు. అనారోగ్యానికి గురైన 43 మంది విద్యార్థులకు సత్వరం దగ్గరలో ఉన్న సిహెచ్సికి తరలించి అందరికీ వైద్య పరీక్షలు చేయించి ఎవరికైతే వైద్య సేవలు అవసరం ఉందో వాళ్ళందరికీ కావలసిన చికిత్సని అక్కడికక్కడ అందించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పూర్తిగా కోలుకున్న అనంతరం రెండు రోజుల తర్వాత వైద్యులు డిస్చార్జ్ చేశారని కలెక్టర్ చెప్పారు.కురుపాం సిహెచ్ సి లో 15 మంది, సాలూరులో ఇద్దరు వేరొక సిహెచ్సిలో ఇద్దరు పిల్లలు మొత్తం మూడు సిహెచ్సిల్లో 19 ఉన్నారని వారికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నప్పటికీ దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థినులు మరణించడం చాలా బాధాకరమని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరు అంజలి కాగా ఇంకో అమ్మాయికి మరింత మెరుగైన వైద్యంకోసం విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించడం జరిగిందని, అక్కడ వైద్యం పొందుతూ అమ్మాయి మరణించడం దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు. నీరజ అనే అమ్మాయి కూడా కేజీహెచ్‌లో వైద్య సేవలు పొందుతూ అమ్మాయి కోలుకుందని, ఇప్పుడు అమ్మాయి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని కలెక్టర్ వివరించారు. వీటిపై విచారణకు ఆదేశించడం జరిగిందని, సెప్టెంబర్ 10న పాఠశాలలో అనారోగ్యానికి గురైన విద్యార్థినుల మెడికల్ నివేదికలు అందజేయాలని మెడికల్ ఆఫీసర్ ని ఆదేశించామని, నివేదికల ప్రకారం అదే రోజు ఆర్‌డీటీ, మలేరియా పరీక్షలు టెస్టులు చేయడం జరిగిందన్నారు. వైద్య పరీక్షల్లో విద్యార్థులందరికీ కూడా ఆ నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందని, కొంతమందికి కొంచెం జ్వరం లక్షణాలున్నాయని, విద్యార్థులు తమ సొంత గ్రామాలకు వెళ్లేటప్పుడు ఉత్సాహంగానే ఉన్నారని నివేదికలో పేర్కొనడం జరిగిందన్నారు. అంజలి అనే అమ్మాయి ఇంటికి వెళ్ళిన తర్వాత కొంచెం అనారోగ్యం ఎక్కువ అవ్వడంతో దగ్గరలో ఉన్న అసుపత్రికి వెళ్లినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో చెప్పినట్టు తెలిసిందని కలెక్టర్ అన్నారు. అమ్మాయికి వైద్యుని వద్ద వైద్యం చేసిన తర్వాత తల్లిదండ్రులు మరుసటి రోజు బలవంతంగా ఇంటికి తీసుకువెళ్లినట్టు తెలిసిందని చెప్పారు. అమ్మాయికి వాళ్ళ ఇంటి వద్దే లోకల్‌గా ఏదో వైద్యం చేయించి ఉండొచ్చని, ఈ అంశంపై కూడా విచారణ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రెండో అమ్మాయికి జిల్లా ఆసుపత్రితో పాటు, కేజీహెచ్ లో కూడా వైద్య సేవలు అందించామని, మూడో అమ్మాయిని కాపాడుకోగలిగామని అన్నారు. మెడికల్ రిపోర్ట్స్‌లో ప్రైమరీగా స్కూల్లో జరిగిన సంఘటనలో మొత్తం నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందని, 20వ తారీఖున పిల్లలు వారి వారి ఊర్లకు వెళ్ళారని కలెక్టర్ చెప్పారు. అదే పాఠశాలను జాయింట్ కలెక్టర్ తో కలిసి 19వ తేదీన అంటే ఒక రోజు ముందు పర్యటించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఆ పిల్లలతో పర్సనల్‌గా మాట్లాడడం జరిగిందని, భోజనంలో మాంసాహారం ఇవ్వడం లేదని పిల్లలు పిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు. ఇదే విషయంపై వైద్యుని వివరాలు కోరగా ఒకరిద్దరికి జ్వరాలు వచ్చినప్పుడు సందేహించి, వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్ళని అక్కడి పాఠశాలలకు పంపించి అక్కడ త్రాగునీటిని పరీక్షించగా ఎటువంటి ఇన్ఫెక్షన్ లేదు సురక్షితమని చెప్పి ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్ళ నివేదికలు అందజేశారని కలెక్టర్ అన్నారు.

వీటన్నిటిని పరిశీలించిన తర్వాత ఆర్‌ఆర్‌టీ టీమ్ ఒక దాన్ని విజయనగరం నుంచి పిలిపిస్తున్నామని, స్పెషలిస్ట్ టీమ్ సభ్యులు ఎందుకు డాక్టర్లు వైద్యం చేసిన తర్వాత కూడా ఆ పిల్లలు చనిపోయారు. ఒక్కసారిగా 43 మంది పిల్లలు ఎందుకు జ్వరాలతో ఇబ్బంది పడ్డారు అనే కోణంలో దర్యాప్తు చేసి నివేదికలు సమర్పిస్తారని, కారణాలు తెలిసిన తరువాత చర్యలు చెప్పడతామని కలెక్టర్ అన్నారు. స్కూల్ నుంచి విద్యార్థులు 20న వెళ్తే 25నుంచి జ్వరాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇది పాఠశాలలో జరిగిందా, లేక విద్యార్థుల ఇంటి వద్దే ఈ సమస్య ఉత్పన్నమైందా, ఇతరత్రా కారణాలు ఉన్నాయా అని కూడా విచారణ చేయమని ప్రత్యేక టీమ్‌కు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. అదే విధంగా వ్యక్తిగతంగా కూడా డిసిహెచ్ఎస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డిఈఓలతో కమిటీ వేయడం జరిగిందని,దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికలు వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లా అధికారులతో పాటు, విజయనగరం జిల్లా నుండి కూడా ఒక స్పెషలిస్ట్ టీమ్‌ను పిలిపిస్తున్నామని కలెక్టర్ సమావేశంలో అన్నారు. ప్రతి రోజు క్లాస్ టీచర్లు, ఆశా వర్కర్లు పిల్లల్ని ఫాలోఅప్ చేస్తూ ఉన్నారని చెప్పారు. పిల్లల ఆరోగ్యాన్ని ప్రతిరోజు అడిగి తెలుసుకుంటున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ చిన్న లక్షణాలు ఉన్నా వెంటనే హాస్పిటల్‌కు తరలించి, వైద్య సేవలు అందించడం జరుగుతోందని ఆయన తెలిపారు. అదే విధంగా అడ్మినిస్ట్రేషన్ వైపు నుంచి, ఐటీడిఏ నుంచి కూడా అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ వివరించారు. వైద్య సదుపాయాల్లో ఎక్కడా కొరత లేకుండా ప్రత్యేకంగా డిసిహెచ్ఎస్ వెళ్లి సిహెచ్‌సిలో ఉండి అక్కడ వాళ్ళ వైద్య సేవల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నానని కలెక్టర్ తెలిపారు. కారణాలు తెలిసిన తరువాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తామని అన్నారు. రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభిస్తారని, పిల్లలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి ప్రత్యేకమైన టీమ్‌ను ప్రతీ పాఠశాలకు పంపిస్తున్నామని కలెక్టర్ అన్నారు. విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆయా పాఠశాలలకు పంపిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. రెండు రోజుల పాటు ఆ బృందాలు అక్కడే ఉండి పూర్తి స్థాయిలో ఎటువంటి చిన్న సమస్య కూడా లేకుండా ఎన్స్యూర్ చేసుకున్న తర్వాతనే ఆ బృందాలు వెనక్కి వచ్చేలాగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

తోయక కల్పన మృతి దురదృష్టకరం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : తోయక కల్పనకు అవసరమైన చికిత్స అందించి, మెరుగైన చికిత్స కొరకు కెజిహెచ్‌కు రిఫర్ చేసినప్పటికీ దురదృష్టవశాత్తు మృతి చెందిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు తెలిపారు. కురుపాం మండలం దండుసుర గ్రామంలో నివసిస్తున్న తోయక కల్పన (14) గత నెల 21న కడుపు నొప్పి, వాంతులని చెప్పగా, ఎం.ఎల్.హెచ్.పి సూచనల మేరకు ఆశా వర్కర్ ఆమెకు మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆమె తల్లి 22న కురుపాం సిహెచ్‌సికి తీసుకువెళ్లగా ఆమెను ఆసుపత్రిలో చేర్చిన పిదప రోగ లక్షణాలకు చికిత్సను అందించడం జరిగిందని తెలిపారు. ఆ తదుపరి ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. ఆ తదుపరి 24న ఆమెకు రక్తపరీక్ష నిర్వహించగా ప్రతికూలంగా వచ్చిందని, తదుపరి చికిత్స కోసం అదే రోజున ఆమెను పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు ఆమె నిరాకరించగా, 25న హెపాటిక్ ఎన్సెఫలోపతి కేసును విజయనగరంలోని మహారాజా ఆసుపత్రికి రిఫర్ చేశారని అన్నారు. మహారాజ ఆసుపత్రిలో పలు పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఆమెకు 29వరకు మహారాజాలో హెపాటిక్ ఎన్సెఫలోపతి మరియు మెనింజైటిస్ చికిత్స జరిగిందన్నారు. తదుపరి చికిత్స కొరకు ఆమెను విశాఖపట్నం కెజిహెచ్ కు రిఫర్ చేశారని, అయితే దురదృష్టవశాత్తు ఆమె అక్టోబర్ 1న మధ్యాహ్నం 3.00 గం.లకు కెజిహెచ్ వద్ద మరణించినట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించడమే 'సాన్' చారిటీ ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర-చింతపల్లి : సేవా కార్యక్రమాలు నిర్వహించడమే సాన్ చారిటీ ముఖ్య ఉద్దేశమని ఆ చారిటీ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు అన్నారు. విజయదశమి (దసరా)ని పురస్కరించుకుని సాన్ చారిటీ తరపున గిరిజనలు, చిన్నారులకు స్వీట్లు పంచడం జరిగింది సాన్ ఛారిటీ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు అన్నారు. అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నా, ఛారిటీ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తుందని చారిటీ ఫౌండర్ అప్పలనాయుడు అన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర కశ్మీర్ లంబసింగి గ్రామంలో గిరిజనులు, చిన్నారులకు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని స్వీట్లు పంచి వారితో దసరా పర్వదిన సంతోషాన్ని పంచుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడమే తమ చారిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని, అందులో భాగంగా దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులకు స్వీట్లు పంచి వారితో పాటు తాము కూడా ఆనందాన్ని పొందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు కూడా వైద్యం అందించాలి

ట్రైబల్ రైట్స్ ఫోరం డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం : ఏకలవ్య పాఠశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు కూడా గురుకుల పాఠశాల విద్యార్థులు తోపాటు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ట్రైబల్ రైట్స్ ఫోరమ్ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కరరావు ను కోరారు.. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం పరీక్షించేందుకు వచ్చిన ఆయనను గిరిజన నాయకులు కలిసి ఏకలవ్యపాఠశాల విద్యార్థులు పడుతున్నా ఆరోగ్య ఇబ్బందులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన వారికి కూడా ఖచ్చితంగా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మౌలిక సదుపాలపై రింతాడ గ్రామ సభలో చర్చ

విశాలాంధ్ర-జీకే విధి : గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ గ్రామసభ లో అనేక సమస్యలు కోసం ప్రస్తావించడం జరిగింది. ప్రధానంగా పనసలొద్ది ఏబులం కుమ్మర వీధి చాప గడ్డ కుమ్మరి వీధి గొడ్డిచింత కొత్త బంధ గ్రామాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేక స్థానికంగా ఉన్నటువంటి గిరిజనులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. తాగటానికి నీరు, రహదారి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామసభలో పంచాయతీ ప్రెసిడెంట్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ మడమల సోమేశ్ కుమార్, కార్యదర్శి అరుణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే గ్రామ సభ సందర్భంగా మా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ప్రభుత్వం ప్రారంభించిన ఆది కర్మయోగి అభియాన్ గ్రామ కార్యచరణ ప్రాణాలిక 2030 పైన చర్చించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అందరికీ ఇల్లు మెరుగైన పరిశుద్ధ పరిశుభ్రమైన నీరు లభ్యత ,విద్యుత్ సదుపాయం సుస్థిర, మెరుగైన జీవనోపాధి సమగ్ర విద్య ,ఆరోగ్యం పోషక ఆహారం అన్ని గ్రామాలకు సమీప ప్రాంతాలకు రహదారి సదుపాయాలని కల్పించటం పూర్తిస్థాయిలో అనగా 100% అర్హులందరికీ అందజేయుటకు ఆదికర్మ యోగి అభియాన్ గ్రామ కార్యాచరణ ప్రాణాలిక 2030 ను తయారు చేయుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రింతాడ పంచాయితీ ప్రధాన జనసేనకార్యదర్శి గబులంగి గణేష్, జనసేన మండల అధ్యక్షులు కొయ్యం బాలు, సచివాలయం సిబ్బంది , గ్రామ ప్రజలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్లికోట గ్రామాన్ని ప్రభుత్వ విప్ జగదీశ్వర్ పరిశీలన

విశాలాంధ్ర-కూనవరం : గత రెండు రోజుల నుండి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన తర్వాత వాతావరణ శాఖ హెచ్చరిక ప్రకారం ఒరిస్సా రాష్ట్రం కురుస్తున్న వర్షాలకు నాగవల్లి నాగావళి నది ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడంతో కోటిపాము పంచాయితీ గుంప సోమేశ్వర్ ఆలయం పూర్తిగా మునిగిపోవడంతో ఆ పక్కనే ఉన్న కల్లికోట గ్రామం వరద ఒక్కసారిగా రాత్రిపూట ఎక్కువ అవ్వడంతో ప్రజలకు ప్రజలు నానా ఇబ్బందులు వద్దారు ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు టి జగదీశ్వరి శుక్రవారం ఆమె పరిశీలించారు చుట్టుపక్కల ఉన్న రైతులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కల్లికోట గ్రామాలకు ఇలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపడతామని అలాగే వ్యవసాయ అధికారులకు పంట ఎంత నష్టపోయిందో ప్రతి రైతుకు అడిగి నష్టపరిహారం నివేదిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో టీడిపి మండల కన్వీనర్ ఎస్ శేఖర్ పాత్రుడు బిజెపి ద్వారపు రెడ్డి సురేష్ జనసేన మండల కన్వీనర్ శ్రీకర్ కురుపాం మార్కెట్ వైట్ చైర్పర్సన్ గారు గౌరీ శంకర్రావు బురిడీ వేణుగోపాల్ నాయుడు పడాల హరిప్రసాద్ పి రాఘవ కొట్టాపు తిన్నాదా బత్తిలి శీను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడగరపల్లిలో ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని వంచుల పంచాయతీ అడగరవల్లిలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం సర్పంచ్ వనపల కాసులమ్మ, తెదేపా మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు,జనసేన నాయకులు కూడా మధు కుమార్ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కూడా మధు కుమార్ మాట్లాడుతూ ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమం ద్వారా మా అడగరాపల్లి గ్రామం ఎంపిక కావడం శుభ పరిమాణం అని ప్రధానంగా మా గ్రామంలో డ్రైనేజీ,బీటీ రోడ్డు,సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ఈ ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం ద్వారా ఈ సమస్యలు పరిష్కారంతో అడగర పల్లి గ్రామం అభివృద్ధి చెందాలని అధికారులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అడగరపల్లి గ్రామ పెద్దలు అరడా సత్తిబాబు,బూడిద జానకిరావు, మాజీ సర్పంచ్ అరడా చిన్నబ్బాయి, లోతగంగరాజు లైజన్ వర్కర్, బూడిద వెంకటరావు వీఆర్పి, పంచాయతీ సెక్రెటరీ శివ, సచివాలయం సిబ్బంది, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నేటి ఆటో డ్రైవర్ల సేవాపథకానికి పెద్ద ఎత్తున ఆటోడ్రైవర్లు, యజమానులు తరలిరండి

విశాలాంధ్ర-సీతానగరం : నేడు పార్వతీపురం నియోజకవర్గం లో ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో జరగనున్న ఆటో డ్రైవర్ల సేవా పథకానికి మండలం నుండి పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు యజమానులు తరలిరావాలని మండల టిడిపి అధ్యక్ష ,కార్యదర్శులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడులు కోరారు. మండల టిడిపి నాయకులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నేడు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం 15 వేల రూపాయలను జమ చేయనున్నదని తెలిపారు.

కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా ఉండేందుకే డిజిటల్ బుక్ రూపకల్పన

డిజిటల్ బుక్ ఆవిష్కరణలో మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత రాష్ట్రంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదని రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యనాయకులతో కలిసి డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అరాచకపాలన సాగిస్తుందన్నారు.వైకాపా కార్యకర్తలు, నాయకులు, ప్రజలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ వేధింపులకు గురిచేస్తుందన్నారు. ఈ క్లిష్ట సమయంలో కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉండేందుకు వైకాపా అధినాయకత్వం డిజిటల్ బుక్ ను అవిష్కరించిదన్నారు. ఈ బుక్‌లో వేధిస్తున్న అధికారులు, నాయకుల వివరాలను ఆధారాలతో సహా డిజిటల్ బుక్‌లో పొందుపరిచేందుకు వీలుగా బుక్‌ను రూపొందించారన్నారు. డిజిటల్ బుక్ రెడ్ బుక్‌కు పోటీగా పెట్టిన బుక్ కాదన్నారు.అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలను ఆదుకోవడమే డిజిటల్ బుక్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.భారత రాజ్యాంగం రాముడు పాలనను చూపితే రాష్ట్రంలో రెడ్‌బుక్ అనే రావణ పాలన కొనసాగుతుందన్నారు.దసరా నాడు రావణ సంహారం జరిగినట్లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగ సంహారం జరిగి భారత రాజ్యాంగం ప్రకారం పాలనకొనసాగా లన్నారు. రాష్ట్రంలో రెండువేల మంది వైకాపా నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికారులు, కూటమి నాయకులు గుర్తెరగాలన్నారు. వైసీపీ కార్యకర్తలను వేధిస్తే వైకాపా అధికారం లోకి వచ్చాక వేధించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.డిజిటల్ బుక్‌లో పేరు నమోదు అయ్యేలా అధికారులు ఏకపక్షంగా పనిచేయవద్దన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంతటి భయంకరమైన పాలన గతంలో ఎన్నడూ చూడ లేదన్నారు.డిజిటల్ బుక్‌లో అధికారి,నాయకుల వివరాలు నమోదు చేసేందుకు సోషల్ మీడియా వారిని లేదా తన కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

సంధ్యారాణి మాట తీరు ఆక్షేపణీయం... మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణి సంభోదించే తీరు ఆక్షేపణీయమన్నారు.మాజీ ముఖ్యమంత్రి అన్న విషయం మరిచి వ్యంగ్యంగా మాట్లాడటం తగదన్నారు.తాను నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా పనిచేసిన ఏనాడు ప్రత్యర్థి పార్టీ అధినాయకత్వాన్ని,స్థానిక నాయకులను కించపరుస్తూ మాట్లాడలేదన్నారు. ప్రశాంతంగా ఉన్న సాలూరు రాజకీయం సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణి వ్యవహార శైలితో వేడెక్కుతుందన్నారు.మాజీ ముఖ్యమంత్రి పై అనుచిత వాఖ్యలు చేస్తున్న సంధ్యారాణి పేరు డిజిటల్ బుక్ నమోదు అవుతుందన్నారు.పట్టణ ప్రజలకు తన వ్యవహార శైలి పై కొంత అపోహ ఉండేదని నేడు అదే పట్టణ ప్రజలు రాజన్నదొరని ఆదరిస్తున్నారన్నారు.కూడు,గూడు,గుడ్డ కోసం అనునిత్యం పోరాటం చేసే గిరిజనులు తల్లికి వందనం పథకానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. పాచిపెంట మండలంలో 40 మంది గిరిజనులకు తల్లికివందనం రాకపోవడం శోచనీయమన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను అణగదొక్కేందుకు వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి మావుడి శ్రీనివాసనాయుడు, సాలూరు వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ముఖ్య నాయకులు పిరిడి రామకృష్ణ, మాదిరెడ్డి మధుసూదన రావు, ఎంఎస్ నారాయణ, కాకిరంగా తదితరులు పాల్గొన్నారు.

ఆదికర్మ యోగి అభియాన్ విజన్ ప్లాన్ పారదర్శకంగా చేపట్టాలి

విశాలాంధ్ర-గంగవరం : మండలంలో శుక్రవారం ఆదికర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో పూర్తి పారదర్శకంగా చేపట్టాలని గంగవరం మండల ఎక్స్ ఎంపీపీ తీగల ప్రభ అన్నారు. గంగవరం మండలంలోని గంగవరం సచివాలయ ఆవరణలో శుక్రవారం సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షతన ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఈ పథకం చాలా ఉపయోగ కరమైందన్నారు. దీనిని ప్రస్తుతం కొన్ని గ్రామాలకే పరిమితం చేశామని త్వరలో అన్ని గ్రామాల్లోనూ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రాముఖ్యంగా ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో వెనుకబడిన మన లాంటి గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు అమలు కొరకు ఒక ప్రణాళిక సిద్ధం చేయుట అన్నారు. దానిలో భాగంగా 2025-2030 మధ్య కాలంలో 5 సంవత్సరముల కాలంలో ప్రణాళిక సిద్ధం చేసి ప్రతిపాదనలు చేసిన మౌళిక సదుపాయాల కల్పనకు అవకాశాలు ఉంటాయన్నారు. కాబట్టి మన గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు క్షుణ్ణంగా ఎలాంటి బేషజాలు లేకుండా ఎంపిక చేసుకువాలని కోరారు. తద్వారా ఆయా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చెందాలో గ్రామస్థాయి నుండి విజన్ ప్లాన్ తయారు చేసుకుని ఆ ప్లాన్ ని గ్రామసభలో ఆమోదం పొందడానికి చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఎక్స్ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, కొమ్మన్న చిన్నారావు, సారపు సత్యవేణి, పీసా కార్యదర్శి పిల్లా చిన్ని బాబు, వార్డు మెంబర్లు చుక్క రమేష్, మట్టా వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, సందీప్, జయలక్ష్మీ, వెలుగు, అంగనవాడి, హెల్త్ డిపార్ట్మెంట్ వారు,తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ ప్రారంభం

విశాలాంధ్ర, సీతానగరం: మండలంలో ఏప్రిల్ 2024నుండి మార్చి 2025వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ ప్రారంభమైనట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రరావు, ఏపిఓ బాలకృష్ణ, జెఈ సోమేశ్వరరావులు తెలిపారు. 35 గ్రామపంచాయతీలో నెలరోజులపాటు సోషల్ ఆడిట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎస్ ఆర్ పితో పాటుడిఆర్ పి లు ఎనిమిది మంది సత్యం,జి సతీష్, హరి, తిరుమలరావు, ఎం.నరేష్ ఎం మధుసూదన రావు, జి గుంపస్వామి, టి రవిల ఆధ్వర్యంలో విఎస్ఏలు సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో పూర్తయిన తర్వాత మండల స్థాయిలో సామాజిక వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

మహాత్మునికి ఆర్య వైశ్యసంఘం, వాసవీ క్లబ్ సభ్యులు నివాళి

విశాలాంధ్ర-సీతానగరం: గురువారం నాడు గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సచివాలయందగ్గర ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద సీతానగరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవీ క్లబ్ సభ్యులు కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలకు చెందిన నాయకులు మమ్ముల విశ్వేశ్వరరావు, కూర్మదాసు వాసు, ఆరిశెట్టి సత్యనారాయణ, కూర్మదాసు శ్రీనివాసరావు, ఆరిశెట్టి గోవిందరావు, గ్రంథి శ్రీనివాసరావు, కూర్మదాసు లక్ష్మణరావు, కె.దేవుడు, కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డాన్స్ విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట : దోనుబాయి గ్రామంలో దుర్గ నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా డాన్స్ రాజా డాన్స్ కార్యక్రమం లో మూలలంక గ్రామం యువత ప్రథమ బహుమతి రూ 15,000/ మొండెంకల్ ద్వితీయ బహుమతి రూ 10,000/ జల్లార గ్రామం తృతీయ బహుమతి రూ 7,000/ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఇంకా సర్పంచ్ కూ రంగి. వెంకునాయుడు, నమ్మక సంగమేష్ ఉపాధ్యాయుడు నిమ్మక రవి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామాల అభివృద్ధి

జి.కె వీధి టీఎన్ ఎస్ఎఫ్ టీడిపి నేతలు

విశాలాంధ్ర-జీకే విధి : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే మళ్లీ గ్రామాల అభివృద్ధికి పుష్టిగా నిధులు మంజూరు అవుతున్నాయని తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జి.కె.వీధి టీఎన్ ఎస్ ఎఫ్ టీ డీ పీ నేతలు పేర్కొన్నారు. గ్రామాలకు సీసీ రోడ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధులు, జిల్లా పరిషత్ నిధులు, మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం, పిఎం జన్మన్ ఇల్లులు పంచాయితీలకు వచ్చే నిధులు పూర్తిస్థాయిలో మంజూరు అవ్వటమే ఇందుకు నిదర్శనమని గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృత నిశ్చయంతో ఉన్నారని జి. కె. వీధి టిడిపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి కొర్ర. బలరాం జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి. కళ్యాణి, గుంట. బుజ్జి బాబు తెలుగు మహిళా అధ్యక్షురాలు జర్ర వెంకటలక్ష్మి మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, నేతలు వండలం బాలయ్య, మనుగూరు చిన్నబాయి దేశగిరి పొట్టి పడాల్, మనుగూరు శంకురాయ్య, కిల్లో కుమారి తదితరులు పాల్గొన్నారు.

వట్టిగడ్డ రిజర్వాయర్ దిగువన వంతెన నిర్మించాల్సిందే

ఆదివాసి గిరిజనాభ్యుదయ సంఘం అధ్యక్షులు అరిక చంద్రశేఖర్ డిమాండ్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని వట్టిగడ్డ ప్రాజెక్ట్ దిగువున వంతెన నిర్మించాలని గిరిజనులతో కలసి ఆదివాసి గిరిజనాభ్యుదయ సంఘం అధ్యక్షులు అరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. వర్షం పడుతుందంటే ఆ గిరిజన వాసులకు నరకమే ఏ క్షణంలో నీటి ఉధృతి పెరుగుతుందోనన్న భయం ఒక ప్రక్కయితే అవసరాల నిమిత్తం వెళ్లి తిరిగిరాని తమ వారికోసం ఎప్పుడు వస్తారో నని ఎదురుచూస్తున్న వైనం మరోవైపు.పనుల నిమిత్తం బయటకు వెళ్లలేని పరిస్థితి వివరాలలోకి వెళ్తే మండలంలోని రావాడ వట్టిగడ్డ రిజర్వాయర్ ఆవలి ఉన్న తూర్పు ముఠా ఏజెన్సీ లో ఉన్న అలమండ టికే జమ్ము పీటీ మండ కొండచిలకాం పంచాయతీ ల పరిధిలో గల సుమారు 30 గిరిజన గ్రామాల ప్రజలకు వర్షం పడిందంటే బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లే..అంతేకాకుండా ఏ విధమైన అనారోగ్య సమస్యలు తలెత్తిన మరణాలు సంభవించడమే తప్ప ఏమీ చేయలేని దుస్థితి అయితే గురువారం కురిసిన భారీ వర్షానికి రిజర్వాయర్ నీటిమట్టం పెరగడం తో ఇంజనీరింగ్ అధికారులు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడంతో భారీ వరద కారణంగా గిరిజనులు రాకపోకలకు తీవ్ర అంతరాయము ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు . ఇంత తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఇక్కడ వంతెన నిర్మించండని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకొని గిరిజన ప్రాంతవాసులను ఆదుకోవాలని కాసేపు అక్కడే గిరిజన వాసులతో కలసి ఆదివాసి గిరిజనాభ్యుదయ సంఘ అధ్యక్షులు అరిక చంద్రశేఖర్ నిరసన తెలియజేసి అనంతరం రిజర్వాయర్ దిగువన వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు.

ఐటీడీఏలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏలో గురువారం గాంధీ జయంతి వేడుకలను సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేటి యువత గాంధీజీ భావాలను అనుసరించి మంచి మార్గాల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలనాధికారి వి.సునీల్, ఇతర ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నష్టపరిహారం నిత్యవసరాలు అందించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని రామవరం పంచాయతీ లో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ కారం. బుచ్చమ్మ చేతులమీదుగా సచివాలయం అధికారులకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ మూడు నెలలుగా వరదలు వస్తూపోతూ ఉండటంతో ప్రజలు పనులు లేక నానా ఇబ్బందులు పడ్డారని వారికి తక్షణమే బియ్యం నిత్యవసర సరుకులు తో పాటు విపత్తుల నష్టపరిహారం అందించాలని ఆమె అన్నారు. సెప్టెంబర్ నెల 20వ తారీకు నుంచి రహదారులు నిలిచిపోవడంతో భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక దగ్గరలో వరద ప్రవహించిందని రైతులు వరి పంట వేయటంతో వారం రోజులుగా పొలాలలో నుండి వరద తగ్గకపోవడంతో వరి కుళ్ళిపోయి పనికి రాకుండా పోయిందని అధికారులు వరి పొలాలను సర్వే చేసి నష్టం వివరాలను పై స్థాయి అధికారులకు తెలియపరచి నష్టపరిహారం అందించేలాగా కృషి చేయాలని. గోదావరి శబరి నదుల కువచ్చిన వరదల కారణముగా విపత్తుల నిర్వహణ శాఖ ద్వారా, ఉవద్రవం సంభవించినప్పుడు ప్రజలకు కనీసం కుటుంబకు ఆర్థికముగా సహాయము అందించుటకు కృషి చేయాలని. ప్రతి కుటుంబానికి బియ్యం. నిత్యావసర సరుకులు అందించాలి. ఈ క్రాపుచేసి రబి పంటకు అవసరమైన. విత్తనాలు, ఎరువులు, రెండవవిడత అన్నాధాత సుఖీభవః. పథకమునకు అర్హులైన రైతు కుటుంబాలకు అందించుటకు స్థానిక వ్యవసాయ సహాయక అధికారి, స్థానిక వీఆర్వో చొరవతీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని. సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అర్థగంట పాటు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కారం సుందరయ్య వడ్లది రమేష్ నాయకులు కుంజా నాగిరెడ్డి ఆసు. లక్ష్మయ్య, సుధీర్, రైతులు, గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విధేయతకు పట్టం కట్టిన అధినేత జగన్మోహన్ రెడ్డి

- వైఎస్ఆర్‌సిపి సిఈసిగా నియామకంపై హర్షం
- చింతపల్లి ఎంపిపి అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యనిర్వాహక మండలి (సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సభ్యునిగా అరకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు చెట్టి పాల్గుణ నియామకంపై చింతపల్లి మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యునిగా నియమితులైన ఆయనను శుక్రవారం అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజా రాణి ఆధ్వర్యంలో స్థానిక మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్‌వల్లితో కలిసి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపి అనూష దేవి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో విధేయులకు సముచిత స్థానం కల్పించడం సంతోషంగా ఉంద న్నారు. పార్టీలో విధేయులుగా ఉన్నవారికి పార్టీ అధినేత మంచి అవకాశాలు కల్పిస్తారు అనేదానికి ఈ పదవులు అందుకున్న వారే ఉదాహరణ అన్నారు. రాబోవు కాలంలో పార్టీ పరంగా పార్టీ శ్రేణులకు మరిన్ని పదవులు లభిస్తాయని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ముందస్తుగా కేంద్ర కార్యనిర్వహక మండలి సభ్యునిగా పెద్దలు, పార్టీ విధేయులకు చెట్టి ఫాల్గుణ నియమితులు కావడంపట్ల ఆయనను తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతుపై ప్రకృతి కన్నెర్ర

తీవ్రంగా పంట నష్టాలతో ఆందోళనలో రైతాంగం

విశాలాంధ్ర-పాలకొండ : రైతులు తమ పంటలను వాయుగుండం ప్రభావం నుండి కాపాడుకోవాలంటే అక్టోబర్ 15 లోపల చేతికందే పంటలను వేసుకోవాలి.వరిలో ఏ రకమైన విత్తనాలు వేసినా వాయుగుండం ప్రభావం తప్పదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారని అభుదయ రైతు ఖండాపు ప్రసాద్ రావు గుర్తు చేశారు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ లక్ష్మీ వారంలో కురిసిన గాలులతో కూడిన వర్షాల కారణంగా ఈ తుఫాను ప్రభావంతో స్వల్పకాలిక రకాలైన ఎంటీయు 1121,1382, ఆర్&ఆర్ 15048, కాటన్ దొరా,సన్నాలులాంటి వరిలోని మధ్యకాలిక రకాలూ నేలమట్టమయ్యాయి.అదే లక్ష్మీ వారంలో కురిసిన గాలులతో కూడిన వర్షాలు రైతులను తీవ్రంగా వేదించాయి. అక్టోబర్ 30 తర్వాత, నవంబర్ మొదటి వారంలో అల్పపీడన గాలులతో వర్షాలు కురిస్తే మధ్యకాలిక,దీర్ఘకాలిక రకాలైన స్వర్ణ, సాంబ మసూరి, శ్రీకాకుళం సన్నాలు,మటెరు సాంబ వంటివి నష్టపోతాయి. ఈ రకాలను వేసిన రైతులకు తప్పనిసరిగా నష్టం జరుగుతుంది. తెగులు, పురుగుల ఉధృతి పెరుగుతోంది. మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో లేకపోవడంతో రైతులు పురుగుల మందుల షాప్‌ల నుంచే మందులు కొనుగోలు చేసుకుంటున్నారు, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించకపోవడంతో రైతులు తగిన సలహాలు,సహాయం లేకపోయి నష్టాలను ఎదుర్కొంటున్నారు తక్షణమే నష్టపోయిన రైతులను వారి పంటలను పరిశీలన చేసి నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం త్వరలో చూపాలని ఈ సందర్భంగా ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. రైతుల ఆవేదన పత్రికల ద్వారా అధికారులు ప్రశ్నించబడినా చర్యలు కనబడడం లేదు. వర్ష దేవుడు కరుణించి తోటపల్లి,ఎడమ కలువ సాగునీటి తిప్పలు తప్పాయి. పాలకులు వ్యవసాయంపై శ్రద్ధ వహించకపోతే రైతు తీవ్ర నష్టానికి గురయ్యి,ఆహార భద్రత కు నష్టం వాటిల్లుతుంది.ఒకరిపై ఒకరు విమర్శలు మానేసి వ్యవసాయంపై శ్రద్ధ చూపాలని యావత్ రైతాంగం కోరుతున్నారు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు తెలిపారు.

తుఫాన్ బీభత్సం ఘాట్ రోడ్డులో విరిగిపడిన భారీ వృక్షాలు

గంటల తరబడి వాహనాల అంతరాయం

విశాలాంధ్ర-అనంతగిరి : తుఫాన్ ప్రభావంతో మండలంలోని అలజడి సృష్టించింది దీనితో అనంతగిరి అరకు ఘాట్ రోడ్డు లో పలుచోట్ల గురువారం మధ్యాహ్నం భారీ వృక్షాలు ప్రధాన రహదారి గుండా మీదుగా నేల కొరగడమే కాకుండా గిరిజనుల నివాస గృహాలు పై కప్పు రేకులు కుప్పకూరడమే కాకుండా. ప్రభుత్వ అంగన్వాడి కేంద్రంలలో భారీ వృక్షాలు విరిగిపడి ధ్వంసం అయ్యాయి. అయితే ఘాట్ రోడ్డు శివలింగపురం. తైడా. డముకు. ములియాగూడ. అనంతగిరి. బీసుపురం. మీదుగ అరకు మండలం సుంకరమెట్ట వరకు అడుగు అడుగున ప్రధాన రహదారి మీదుగా భారీ వృక్షాలు విరిగిపడడంతో రాకపోకల సాగించే వాహనాలు ఐదు గంటలపాటు రహదారిపై నిలిచిపోయి దీనితో ఇటు అరకు. అటు ఎస్. కోట నాలుగు .ఐదు కిలోమీటర్ల దూరం భారీగా వాహనాలు ట్రాఫిక్ జామ్ అంతర్యం నెలకుంది. అయితే స్థానిక రెవిన్యూ పోలీస్ యంత్రాంగం రంగంలో దిగి స్థానికుల సాహాయంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వరుసలకు సైతం లెక్కచేయకుండా విరిగిపడిన వృక్షలను కట్టర్ మిషన్లతో గురువారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 8 గంటల వరకు పునర్ధణా పనులు చేపట్టారు. అనంతరం రాకపోకల వాహనాలను అదేవిధంగా నడపారు. పెన్ను తుఫాన్ ప్రభావ కారణంగా మండలంలోని పలు గ్రామాల గిరిజనుల ఇల్లుల పై కప్పు రేకులు ధ్వంసం. అంతేకాకుండా పలు ప్రభుత్వ కార్యలయపై బారి రూక్షాలు విరిగి ధంసమయం. ఇందులో పెదకోట పంచాయతీ పరిధి మద్రేపు గ్రామానికి చెందిన కొండ తాబేలు .ఆనంద్ కు చెందిన ఇల్లు పైకప్పు రేకులు ధ్వసమయ్యాయి. లుంగపర్తి పంచాయతీ పరిధి పెద్దబయలు మరో ఇల్లుపై.పులుసుమాడి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం పై వారి వృక్షాలు విరిగిపడి ధ్వంసమయి అయితే ఆ సమయంలో నివాస గృహాలు అంగన్వాడి కేంద్రం ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంతే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో ఇల్లు కూలిపోయినట్లు సమాచారం. అలాగే తుఫాను ప్రభావ కారణంగా విద్యుత్ తీగలపై భారీ వృక్షాలు విరిగిపడటంతో మారుమూల గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది ఆ గ్రామాల ప్రజలు చీకటిమయం లో మగ్గుతున్నారు. దీనితో అనంతగిరి. కాశీపట్నం. భీమవరం. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి సిబ్బంది పునర్ధరణ పనులు ముమ్మరంగా చేపడుతున్నారు.

భారీ వర్షాలతో ప్రజలకు నానా ఇక్కట్లు

-పలుచోట్ల చెరువులకు గండ్లు

-ఇళ్లలోకి చేరిన వర్షం నీరు- నేలకొరిగిన కూరగాయల పంటలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా బుధ, గురువారం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కోటబొమ్మాళి- సంతబొమ్మాళి మండలాల ఆర్అండ్ బి రహదారి మధ్య ఉన్న మంగళగెడ్డ బుధవారం రాత్రి నుంచి పొంగి ప్రవహించటంతో కోటబొమ్మాళి, సంతబొమ్మాళితో పాటు 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి ఉన్నంత వరకు పోలీసులు కావలి ఉండి వాహనదారులకు అప్రమత్తం చేశారు. అలాగే కొటబొమ్మాళి ఎరకాశి చెరువుకు భారీగా వర్షం నీరు రావడంతో చెరుకు గండి పడింది. దీంతో పంచాయతీ రోడ్డులో ఉన్న దుఖనాల్లో వర్షపునీరు వెళ్ళి ఓ నెట్ సెంటర్ లో ఉన్న కంప్యూటర్లు, పక్కన ఉన్న టైలరింగ్ షాపులో బట్టలు, మిషన్లు నీటమునిగాయి. కోటబొమ్మాళి పరిధిలోని తాటి బంధ చెరువుకు గండి పడడంతో స ఎమారు రెండు ఎకరాలవరకు వరిసాగు పూర్తిగా ఆ పరవాహానికి కొట్టుకుపోయింది. అలాగే మండలం పాకివలస గ్రామంలో సర్వీస్ రోడ్డుకు అనుకొని ఉన్న డ్రైనేజీ వ సికి పోవడంతో వర్షంనీరు, పక్కన ఉన్న చెరువు నిండిపోవడంతో ఆ నీరు గ్రామంలోకి వచ్చి ఇళ్లలోకి చేరడంతో గ్రామస్థులు చెరువు గండి కొట్టారు. అలాగే హరిశ్చం ద్రపురం, కోటబొమ్మాళి, దుర్గంపేట, కొత్తపల్లి, కురుడు, పాకివలస తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అవరణం నీటితో నిండిపోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార స్థులు నానా ఇబ్బందులు పడ్డారు. మండలంలో ఊడికలపాడు, వరహాలమ్మపేట, శ్రీపురం, సౌడాం, పాకివలస, కురుడు, పొన్నానపేట తదితర గ్రామాల్లో సుమారు 100 ఎకరాల్లో చిక్కుడు, వంగ, కాకర, దొండ, బెండ, బీర, కూరగాయల పంటలు నెలకొరిగి పూర్తిగా బురదమయ్యాయని రైతులు వాపోతున్నారు. ఎప్పుడు వరదులు వచ్చిన వరి పంట పోతేనే ప్రభుత్వం ఆదుకుంటుంది కానీ ఎక్కువ ధరకు విత్తనలు కొని సాగు చేస్తున్న కూరగాయల రైతులకు నష్టం వస్తే ఆదుకోవడం లేదని రైతులు వాపోత ఎన్నారు. దీనిపై ధర్యాప్తు జరిపి కూరగాయల రైతులకు ఆదుకోవాలని కోరుతున్నారు.

కళాకారుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జాదుపూడి ఆర్ఎస్లో వర్తక సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా పూజ ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల అనంతరం నిమజ్జన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముందుగా సాంస్కృతిక కార్యక్రమంలో జాదుపూడి ఆర్ఎస్ మహిళలకు గత కొంతకాలంగా శిక్షణ ఇచ్చి ఉత్సవాల్లో ప్రదర్శన చేసినందుకు కోలాట గురువు, ప్రముఖ జానపద సంగీత కళాకారులు,ఆల్ ఇండియా కళా రంగం ఎగ్జిక్యూటివ్ సభ్యులు, టి. బరంపురం వాస్తవ్యులు తిప్పన ధనంజయ రెడ్డి తో పాటు కోలాటం కళాకారిణిలకు వర్తక సంఘం పూజ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. అనంతరం కోలాట మహిళలు గురువు అయిన ధనుంజయ రెడ్డికి సన్మానం తో పాటు గురుదక్షిణ ఇచ్చి ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బి.మనిచంద్రప్రకాష్ రెడ్డి, మృత్యుంజయ పట్నాయక్,సంతోష్ కుమార్ పట్నాయక్, లోపింటి కృష్ణ, మీనా రావు,శ్రీను, ధర్మారావు,శ్యాం గుణ, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వైద్య సేవలపై ఆరా తీసిన కలెక్టర్, ఐటిడిఏ పిఓలు

విశాలాంధ్ర-పార్వతీపురం : కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత వారిలో వచ్చిన అనారోగ్య కారణాలపై జిల్లా ఆసుపత్రికి వెళ్లి వైద్య ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ నాగ శివజ్యోతి, డిసిహెచ్ఎస్ నాగభూషణ రావు, వైద్యులతో వారికి అందుతున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ & ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీవాత్సవ రెడ్డిలు ఆరా తీశారు. విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి పరీక్షలు చేస్తున్నామన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్న వారికీ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి, మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. 50 మంది విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, ఇందులో 20 మంది పూర్తి స్థాయిలో కోలుకున్నారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని, ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కెజిహెచ్‌కి రిఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులు ఇంట్లో ఉన్నా లేదా హాస్టల్లో ఉన్నా వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి తగుచర్యలు తీసుకుంటామన్నారు.

కృపసింధుదాస్ కుటుంబానికి ఘన సత్కారం

విశాలాంధ్ర-పాలకొండ : కళింగాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ వాసుల ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి పూర్వపు అర్చకులు ఆరాధ్యులు స్వర్గీయ కృప సింధు దాస్ పుత్రులు అయిన పూర్ణచంద్రదాస్,శరత్ దాస్,వెంకటేశ్వర దాస్, ముగ్గురికి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ వారు గురువారం ఘనంగా సత్కరించారు వారు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు శ్రీ కోటదుర్గమ్మ తల్లి అమ్మవారు దేవస్థానానికి దినదిన అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పల్లా కొండలరావు,గంట సంతోష్ కుమార్ ఐదవ వార్డు కౌన్సిలర్ వెలమల మన్మధరావు ఆలయ పూర్వపు సేవకులు ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి భాసూరు కృష్ణమూర్తి కర్ర రవికుమార్ ఐడి బాబి లోచర్ల సంజీవరావు వెలమల అప్పారావు అర్చక బృందం దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ (బుజ్జిబాబు)వేమకోటి శర్మ బాబు వేమకోటి శ్రీనుబాబు అనేకమంది అభిమానులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని వినతి

విశాలాంధ్ర-కూనవరం : పంచాయతీ నిధులు దుర్వినియోగాన్ని త్వరగా బయటపెట్టి ఆ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెరపాటి రవీంద్ర చింతూరు ఐటీడీఏ పీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది.అదేవిధంగా నిధుల దుర్వినియోగం జరిగిందని అంత స్పష్టంగా కనిపిస్తున్న వారిపై విచారణ పేరుతో కాలయాపన చేయడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు. ఇంతకాలం ఉప సర్పంచ్ని సర్పంచ్ గా కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని, ఆరు నెలల్లో ఎలక్షన్ పెట్టకుండా సర్పంచ్ గా ఎలా కొనసాగించారని, వెంటనే సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పూర్తి సమాచారం కావాలని ఆ చట్టం ద్వారా అధికారులను కోరడమైనది. ఈ విచారణలో విచారణ అధికారులపై అనేక అనుమానాలు ఉన్నాయని కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఐటీడీఏ పి ఓ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో త్వరగా ఎంక్వయిరీ చేయించి అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తున్నానని, వారు నిజంగా అవినీతికి పాల్పడినట్లు తేలితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని చేసిన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతు ఆత్మహత్యాయత్నం..!

విశాలాంధ్ర-కొమరాడ : తనకు భూమి లేకపోయినా వ్యవసాయంపై నీట మునిగిపోవడంతో కల్లి కోట గ్రామానికి చెందిన రైతు రెండు ఎకరాల కౌలుకు చేస్తూ తీవ్ర నష్టం వాటిల్లడంతో చేసేది గత్యంతరం లేక కౌలు రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొమరాడ మండలం కల్లి కోట గ్రామానికి చెందిన బీజ రాము రెండు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకి నాగావళి నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా పెరగడంతో రాము కౌలుకు చేస్తున్న రెండు ఎకరాల భూమి పంట పొలం మొత్తం ముంపుకు గురైంది. రాము రెండు ఎకరాల పంట పొలాల్లో టమాట క్యాబేజీ పంటలను సాగు చేస్తున్నాడు. రెండు ఎకరాల పంటల సాగు కోసం రెండు లక్షల రూపాయలు పెట్టి ఈ పంటలను సాగు చేస్తున్నాడు. నదుల నీటి ప్రవాహం పెరిగి ఈ రెండు ఎకరాల పంట పొలాల్లో పూర్తిగా ముంపు గురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇది గమనించిన రాము మనస్థాపం చెంది పంట పొలాలకు ఉపయోగించే గడ్డి మందును తాగి శుక్రవారం ఉదయం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పార్వతీపురంలో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. సకాలంలో చికిత్స అందించడంతో రాముకి ప్రాణప్రాయం తప్పిందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వరదల బీభత్సంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోదు అనే ఆలోచనతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకోవడం గ్రామంలో విషాదఛాయలు అమ్ములు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులు కౌలు రైతులకు నష్టపోయిన పంటలకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ముంపు కొరల్లో భాసంగి

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా ఎమ్మెల్యే జగదీశ్వరి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల నిర్వాసిత గ్రామమైన బాసంగి ముంపు కోరల్లో చిక్కుకుంది. తుఫాన్ కారణంగా గురువారం ఒరిస్సా రాష్ట్రంలో కురిసిన వర్షాలకు గురువారం రాత్రి అకస్మాత్తుగా నాగావళి ఉధృతి పెరిగి గ్రామంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో గ్రామంలో గల ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరడంతో ఆ రాత్రి సమయంలో ఏమి చేయాలో తెలియక ప్రజలు వృద్ధులు చిన్నారులతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. అనంతరం గ్రామస్తులు ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కి ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని చేరవేసి తమకు న్యాయం చేయాలని వేడుకొన్నారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ఉదయం హుటాహుటిన గ్రామానికి చేరుకొని ఆ ముంపు ప్రాంతంలో పర్యటించి ముంపు గ్రామ వాసులతో మాట్లాడి అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ దీనిని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఈ సమస్య కచ్చితంగా పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని వారికి హామీ ఇచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ గ్రామాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వై విజయలక్ష్మి డిప్యూటీ ఎంపీడీవో హరిప్రసాద్ చిన మేరంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి అనీష్ అధికారులు మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ టీడీపీ మండల అధ్యక్షులు జోగి భుజంగరావు టిడిపి సీనియర్ దాసరి రామారావు నాయుడు అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు చేరుకొని బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు.

శక్తి టీంలు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పార్వతీపురంలో వున్నటువంటి బస్టాండ్లు, కొత్తవలస, బెలగాం రైల్వే స్టేషన్లు, మున్సిపల్ పార్క్ ఏరియాలలో పెట్రోలింగ్ చేసి, బెలగాం,చాకలి బెలగాం, పార్వతీపురం పట్టణం నందు వున్నటువంటి దుర్గా దేవి విగ్రహాలు చెరువుగట్టు వీధి, కొత్తవలస దుర్గమ్మ వారి ఆలయం, కొత్తపోలమ్మ రాజీవ్ వీధి దుర్గాదేవి విగ్రహం, కొత్త వీధి విగ్రహాలు వద్ద తగిన సూచనలు సలహాలు ఇవ్వటం, మరియు జనశక్తి కాలనీ, చాకలిబెలగాం అమరావతి టౌన్ షిప్, బహిరంగ ప్రదేశాలను సందర్శించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ తన మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో డయల్ 100/112 కాల్ గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తూ ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ మార్చి 13న లాంచ్ చేయడమైనది ప్రతి ఒక్కరు తమ యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాస రావు (1154), మహిళా కానిస్టేబుల్ ఎన్. పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

మొదలైన రీ సర్వే

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండలం అంపిలి గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు అనంతరము భూముల రీ సర్వే కార్యక్రమాన్ని తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సర్వే కి ప్రతి ఒక్క రైతు వివరాలు స్పష్టంగా చెప్పాలని వాటిని పొందుపరచడం జరుగుతుందని రైతులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకమూడి అనిల్ కుమార్ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు సర్పంచ్ లోలుగు విశ్వేశ్వరరావు డిటి పల్లా సన్యాసిరావు వీఆర్వో బంకి రాజా గ్రామ ప్రజలు సర్వే అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను ప్రజలకు అందించండి

- జీఎస్టీ 2.0 అవగాహన సదస్సులో అధికారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: జీఎస్టీ 2.0 రాయితీలను ప్రజలకు అందించాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, తమ్మినేని రవి, రోనంకి వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో వాణిజ్య వ్యాపారవేత్తలు, సచివాలయ సిబ్బందికి చార్టెడ్ అకౌంట్ టెన్స్ అవగాహన కల్పించారు. జీఎస్టీ 2.0 లో ఐదు స్లాబుల లోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుంఖాన్ని తగ్గించి పేద మధ్య తరగతి వారికి అందజేసే విధంగా చర్యలు తీసుకుందన్నారు. కొనుగోలుదారిపై ఇన్పుట్ వస్తున్నందున సెప్టెంబర్ 22 నుంచి తగ్గించిన సుంకాలను వినియోగదారులకు అందించాలన్నా రు. గతంలో ఐదు స్లాబులలో రేట్ అఫ్ టాక్స్ ఉండేదని ప్రస్తు తం ఐదు నుండి 18% తగ్గించినందున తగ్గించిన మొత్తాన్ని లబ్దిదారుకు చిందే విధంగా వ్యాపారులు వ్యవహరించాలన్నా రు. ఎఫ్ ఎం జి సి తినుబండారాలపై జీరో శాతం ఉన్నందున వాటిపై ఎటువంటి సుంకము లేదన్నారు. వీటన్నింటి పైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. చార్టెడ్ అకౌంట్ కొండబాబు, శ్రీనివాస్, సేల్ టాక్స్ ఉద్యోగులు అవగాహన కల్పించిన వారిలో ఉన్నారు. ప్రభుత్వం అందించే రాయితీని చివరి కొనుగోలుదారు వరకు అందించాలని స్పష్టం చేశారు.

అన్నదానం మహాదానం

- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం కుశాల పురంలో దుర్గాదేవి విగ్రహాన్ని నెలకొల్పి తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాన్ని చేసి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషికి ఏ దానం ఇచ్చిన తృప్తి చెందడని అన్నదానంతో మాత్రమే సంతృప్తి చెందుతాడని వివరించారు. గత 18 ఏళ్లుగా కుశల పురం గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి కొందరితో మాలాధారంలో చేసి అమ్మవారికి కుంకుమ పూజలు, హెూమాలు ప్రతి ఏట నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు, హెూమాలు, కార్యక్రమాలు నిర్వహించమని వివరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3500 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఆరపదార్థాలను సూర శ్రీనివాసరావు, సరితా రాణీ దంపతులు అందజేశారు.